


www.manavaarthamirror.com

మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం

12 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



# పరుగులు పెడుతున్న ఏపీ ఆర్థిక వ్యవస్థ..

- జాతీయ సగటు కంటే మెరుగైన వృద్ధి
- జాతీయ సగటును మించి ఏపీ ఆర్థిక వృద్ధి నమోదు
- 2025-26లో 9.9 శాతానికి చేరిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు
- వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో గణనీయమైన ప్రగతి
- ఎల్ నినో ప్రభావంపై సీఎం చంద్రబాబు ఆందోళన
- సంక్షోభంలోనూ 15% వృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు ఆదేశం

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధి పథంలో పయనిస్తోంది. జాతీయ వృద్ధి రేటును అధిగమించి, వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్రం మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు 9.9 శాతానికి చేరుకున్నట్లు జులై 2026 నెలవారీ ఆర్థిక నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రణాళికా విభాగం అధికారులు ఈ నివేదికను సమర్పించారు. నివేదిక ప్రకారం, వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో రాష్ట్రం గణనీయమైన వృద్ధిని సాధించింది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రామిక రంగం 10.6 శాతం, సేవా రంగం 9.9 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

- మిగతా 2వ పేజీలో

# ఫొటోలో రాహుల్ గాంధీతో ఉన్న మహిళ ఎవరు?..

- కేంద్ర మంత్రి ట్వీట్‌పై దుమారం
- రాహుల్ గాంధీ ఫొటోపై గిరిరాజ్ సింగ్ ప్రశ్నలు
- ఫొటో ఎక్కడ? ఎప్పుడు? తీశారని ప్రశ్న
- రాహుల్‌తో ఉన్నది ఎవరని కేంద్ర మంత్రి ఆరా
- ఫొటోలో ఉన్నది స్నేహితుడి కుటుంబమని కాంగ్రెస్ వివరణ
- టెక్సాస్‌లో ఫొటో తీసినట్లు అవి దండియా వెల్లడి
- గిరిరాజ్‌పై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా తీవ్ర విమర్శలు



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓ మహిళ, చిన్నారితో పడవలో ఉన్న ఫొటోపై రాజకీయ దుమారం రేగింది. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఈ చిత్రాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేసి పలు ప్రశ్నలు సంధించారు. ఈ ఫొటో ఎక్కడ? ఎప్పుడు? తీశారో చెప్పాలని కోరారు. రాహుల్‌తో ఉన్నది ఎవరని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ స్పందించింది. ఫొటోలో ఉన్న మహిళ, చిన్నారి రాహుల్ స్నేహితుడి భార్య, కుమారుడేనని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా తెలిపారు. వారంతా కుటుంబ విహారయాత్రలో ఉన్నప్పుడు



# నకిలీ పోలీసులతో ర్యాలీలా?

- వైసీపీపై హోంమంత్రి అనిత నిప్పులు
- పోలీసు వ్యవస్థను వైసీపీ నేతలు అవమానిస్తున్నారన్న అనిత
- క్రిమినల్ రాజకీయాలు చేసేవారికి రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదని వ్యాఖ్య
- వ్యవస్థలను దిగజార్చాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక

నకిలీ పోలీసులతో ర్యాలీలు నిర్వహిస్తూ వైసీపీ నాయకులు రాష్ట్ర పోలీసు వ్యవస్థను తీవ్రంగా అవమానిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ పార్టీ నేతలు ఇలాంటి దిగజారుడు చర్యలకు ఒడిగడుతున్నారని ధ్వజమెత్తారు.

- మిగతా 2వ పేజీలో




## రాష్ట్రవ్యాప్త బంద్‌లో ఏబీవీపీ ఆందోళనలు

రాంచీ: జార్ఖండ్‌లోని రాంచీలో ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షల అవకతవకలపై జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయి. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల్లోని లోపాలను సవరించాలని, సీబీఐ దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు చేపట్టిన విధానసభ ముట్టడి తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జీ, బాష్పవాయువు, వాటర్ కేనాన్లను ప్రయోగించారు.

## 'కేరళ' ఇకపై 'కేరళం'.. బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- విపక్షాల నిరసనల మధ్య చర్చ లేకుండానే ఆమోదముద్ర
- కేరళ అసెంబ్లీ చేసిన తీర్మానం మేరకు కేంద్రం చర్యలు

2లో



## మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతను ఆదుకుంటాం

- బాధితులను స్వదేశానికి రప్పించాలని అధికారులకు ఆదేశం
- బ్యాంకాక్ ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులు
- సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచన




## 'రేవంత్ సోదరులకు కోట్ల రూపాయలు ఎలా వస్తున్నాయి?

- సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారనీ కేటీఆర్ ఆరోపణ
- టెసరాక్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయించారని విమర్శ
- కేవలం లక్ష రూపాయల మూలధనంతో కంపెనీ ఏర్పాటు చేశారని వెల్లడి
- రేవంత్ సోదరులకు షెల్ కంపెనీలు.. భారీగా లబ్ధి: కేటీఆర్ సంచలన ఆరోపణలు






### ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..

## ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం

- 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనాలని మోదీ పిలుపు
- ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని సూచన
- స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని విజ్ఞప్తి
- 'వికసిత్ భారత్' నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపు
- ఈ ఏడాది 'వందేమాతరం'కు ప్రత్యేక ప్రాధాన్యం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా..

- మిగతా 2వ పేజీలో

### డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'..

# భారీ పెట్టుబడులే లక్ష్యం

**సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

- గతేడాది వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై నివేదిక కోరిన సీఎం
- వ్యాపార ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక
- హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్ష
- రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని ఆదేశం

తెలంగాణకు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా డిసెంబరులో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది సదస్సు ద్వారా వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సదస్సు ద్వారా ప్రపంచస్థాయి పెట్టుబడులను తెలంగాణకు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంస్థాగత ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

- మిగతా 2వ పేజీలో



# పెట్టుబడులకు ఏపీ కొత్త పీపీపీ బాట!

సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మంత్రిమండలి నిర్ణయాలను వెల్లడించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలను పెంచడం, మౌలిక సదుపాయాలను విస్తరించడం, ప్రైవేటు పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ.1.23 లక్షల కోట్ల విలువైన పీపీపీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు.

**ప్రారంభ దశలో ప్రభుత్వ అండ**

పీపీపీ విధానంలో చేపట్టే కొన్ని భారీ ప్రాజెక్టులకు తొలినాళ్లలో ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవచ్చు. అయితే దీర్ఘకాలంలో అవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ప్రజలకు, పెట్టుబడిదారులకు ప్రయోజనాలను అందించే అవకాశముంటుంది. ఇలాంటి ప్రాజెక్టులు ఆర్థికంగా నిలదొక్కుకునే వరకు ప్రభుత్వం తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద రూ.1,500 కోట్లను కేటాయించింది. ఇప్పుడు దీనికి అదనంగా వడ్డీలేని రుణాలను అందించే అవకాశాన్ని కూడా కొత్త పీపీపీ విధానంలో పొందుపరచనున్నారు. ప్రాజెక్టుల ప్రారంభానికి, ఆర్థిక వనరుల సమీకరణకు మధ్య ఏర్పడే అంతరాన్ని తగ్గించేందుకు ప్రత్యేకంగా బ్రిడ్జ్ ఫండ్ ఏర్పాటు చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది. ప్రాజెక్టుల నిర్మాణం, అమలు దశలో తాత్కాలిక ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ఈ నిధులు ఉపయోగపడేలా విధివిధానాలను రూపొందించనున్నారు. ప్రభుత్వ మద్దతు, ప్రైవేటు పెట్టుబడులు కలిసేలా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్రంలో పెద్ద ప్రాజెక్టులకు మరింత ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**పెట్టుబడిదారులకు సానుకూల వాతావరణం**

రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతంగా మార్చేందుకు నిబంధనలను సరళీకరించడంతోపాటు.. ప్రాజెక్టుల అనుమతులు, అమలులో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వివిధ శాఖలకు సంబంధించిన చట్టాల్లో ఒకేసారి అవసరమైన సంస్కరణలు తీసుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్ అమ్నిబస్ (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) చట్టం--2026 రూపకల్పనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఒకే చట్టం ద్వారా వివిధ రంగాలకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశం. వ్యాపారాలు ప్రారంభించేందుకు, పెట్టుబడులు పెట్టేందుకు అవసరమైన అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడంతోపాటు.. పెట్టుబడిదారులు ఎదుర్కొనే నిబంధనాపరమైన సమస్యలను తగ్గించేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో వ్యాపార వాతావరణాన్ని మరింత మెరుగుపరిచి.. దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇది దోహదపడుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

**దిశ-2019 బిల్లుకు ముగింపు**

మహిళలు, చిన్నారులపై నేరాలకు కఠిన శిక్షలు, వేగవంతమైన న్యాయ ప్రక్రియను లక్ష్యంగా చేసుకుని గతంలో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు--2019ను ఉపసంహరించుకోవాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఈ బిల్లును గతంలో రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా.. కేంద్ర హోంశాఖ పలు సవరణలను సూచించింది. కొత్త రూపంలో బిల్లును సమర్పించేందుకు ప్రస్తుత బిల్లును వెనక్కి తీసుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా.. దేశంలో పాత నేర చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత వంటి కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయి. మహిళలు, చిన్నారుల రక్షణకు దిశ చట్టం ద్వారా తీసుకురావాలని భావించిన పలు నిబంధనలు ఇప్పటికే కొత్త కేంద్ర చట్టాల్లో పొందుపరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. దీంతో దిశ--2019 బిల్లును కొనసాగించాల్సిన అవసరం లేదని డీజీపీ, న్యాయశాఖ అధికారులు అభిప్రాయపడిన నేపథ్యంలో మంత్రిమండలి ఈ నిర్ణయం తీసుకుంది.

**ఫుట్‌పాత్‌లకు రక్షణ.. పాదచారులకు భద్రత**

పట్టణాల్లో ఫుట్‌పాత్‌ల ఆక్రమణల కారణంగా పాదచారులు రహదారులపైకి వచ్చి ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాదచారుల మరణాలను తగ్గించడం, ప్రజలకు సురక్షితమైన నడక మార్గాలను అందించడం లక్ష్యంగా ఫుట్‌పాత్‌ల రక్షణకు కొత్త విధానం--2026ను తీసుకురావాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన కార్యాచరణ మార్గదర్శకాల ప్రతిపాదనకు కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించడం, వాటిని పాదచారుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడం, పట్టణ ప్రాంతాల్లో సురక్షితమైన నడక మార్గాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. పాదచారుల భద్రతను పట్టణ ప్రణాళికలో కీలక అంశంగా పరిగణించేలా చర్యలు తీసుకోనున్నారు.

# హైదరాబాద్ రహదారులకు ఇక ‘ఒకే వ్యవస్థ’

తగిన భద్రతా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఓఆర్ఆర్ నిర్వహణలో చిన్న లోపం కూడా భారీ ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున.. నిర్వహణ సంస్థ పని తీరును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నాడా లేదా అనే అంశంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. రహదారి నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తే తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు మీద గుంతలు, రహదారి పక్కన అవరోధాలు, సిగ్నలింగ్, వెలుతురు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించే విధానం ఉండాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగర భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుని రహదారులన్నింటినీ విడివిడిగా కాకుండా సమగ్ర రవాణా వ్యవస్థలో భాగంగా చూడాలని సీఎం సూచించారు. భూసేకరణ, రుణాల సమీకరణ, రోడ్ల నిర్మాణం, నిర్వహణ వంటి అన్ని అంశాలను ఒకే వ్యవస్థలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఓఆర్ఆర్‌తో పాటు రీజినల్ రింగ్ రోడ్డు, నగరంలోని ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ప్రధాన రహదారులను సమన్వయంతో అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. రహదారుల నిర్మాణానికి ముందు భవిష్యత్‌లో ఏర్పడే ట్రాఫిక్ అవసరాలను అంచనా వేయాలని సూచించారు. ఇప్పటికే రద్దీగా ఉన్న మార్గాలకు ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయడంతో పాటు.. కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను నగర ప్రధాన రహదారులతో అనుసంధానించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. రోడ్ల ప్రణాళిక, నిర్మాణ ప్రక్రియలో ట్రాఫిక్ పోలీసు విభాగాన్ని తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని స్పష్టం చేశారు.

**టీడీఆర్ ప్రక్రియలో పారదర్శకత**

ట్రాన్స్‌ఫర్ ఆఫ్ డెవలప్‌మెంట్ రైట్స్ విషయంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వం సేకరించిన భూములకు మాత్రమే టీడీఆర్ వర్తించేలా స్పష్టమైన విధానం ఉండాలని సూచించారు. టీడీఆర్ ప్రక్రియ మొత్తాన్ని ఆన్‌లైన్‌లోకి తీసుకురావాలని, మధ్యవర్తుల జోక్యానికి అవకాశం లేకుండా పారదర్శక వ్యవస్థను రూపొందించాలని తెలిపారు. భూముల సేకరణ, అభివృద్ధి హక్కుల బదలాయింపు వంటి అంశాల్లో అవకతవకలకు అవకాశం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. ప్రతి దశను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించవచ్చని చెప్పారు. టీడీఆర్ విషయంలో ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ చుట్టూ అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను ప్రధాన రవాణా మార్గాలతో అనుసంధానించడంలో రేడియల్ రోడ్లు కీలకమని సీఎం పేర్కొన్నారు. రేడియల్ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు నిర్మిస్తున్న రేడియల్ రోడ్--1 పనులను డిసెంబరు 9లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అక్కడికి మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త రహదారులు అందుబాటులోకి వస్తే నగరంలోని ప్రధాన మార్గాలపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడంతో పాటు.. కొత్త పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాలకు వేగంగా చేరుకునే అవకాశం ఏర్పడుతుందని అధికారులు వివరించారు. రోడ్ల నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాల ప్రకారం చేపట్టడంతో పాటు.. పనుల పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోడ్లు నిర్మించిన కొద్ది కాలానికే దెబ్బతినే పరిస్థితి రాకుండా నాణ్యమైన సామగ్రిని వినియోగించాలని తెలిపారు. రహదారులకు ఇరువైపులా పచ్చదనాన్ని పెంచే చర్యలు చేపట్టాలని కూడా సీఎం ఆదేశించారు. నగర విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రహదారుల వెంట మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

## చంచల్‌గూడ జైలు నుంచి
# అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు.. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణరెడ్డి విచారణ

సహచర ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఎం. ఉదయ్ కృష్ణ రెడ్డిని నేడు హైదరాబాద్ పోలీసుల ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. రెండు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇవ్వడంతో చంచల్‌గూడ సెంట్రల్ జైలులో ఉన్న అతడిని అదుపులోకి తీసుకుని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లావణ్య నాయక్ నేతృత్వంలోని బృందం ఉదయ్ కృష్ణ రెడ్డిని విచారిస్తోంది. రేపు కూడా ఈ విచారణ కొనసాగనుంది. ఈ కస్టడీ విచారణలో కేసుకి సంబంధించి మరిన్ని కీలక ఆధారాలు లభిస్తాయని పోలీసులు భావిస్తున్నారు. జులై 29న అరెస్ట్ అయిన ఉదయ్ కృష్ణ రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో అప్పటి నుంచి చంచల్‌గూడ జైలులో ఉంటున్నాడు. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో తనతో పాటు శిక్షణ పొందుతున్న మహిళా అధికారిణి జూలై 18న ఉదయ్ కృష్ణ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత, ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. 2025 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఉదయ్ కృష్ణ రెడ్డి, గతంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా పనిచేశాడు. బాధితురాలితో అతనికి 2025 మధ్యలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బీఎస్ఎన్ఏఏ), ఎస్‌వీపీఎన్‌పీఏలో శిక్షణ సమయంలో వారి మధ్య సంబంధం కొనసాగింది. అయితే, తరచూ గొడవలు, భావోద్వేగ బ్లాక్‌మెయిలింగ్, అనుమానం వంటివి చోటుచేసుకున్నాయి. కొంతకాలం తర్వాత బాధితురాలు అతనితో సంబంధాన్ని తెంచుకుని మరొకరిని వివాహం చేసుకోవడంతో ఉదయ్ కృష్ణ రెడ్డి ఆమెను బెదిరించడం ప్రారంభించాడు. తమ వ్యక్తిగత చాట్‌లను బయటపెడతానని బెదిరించాడు. ఆత్మహత్య చేసుకుంటానని, ఆయుధాలు చూపించి భయపెట్టడం, ఆమె ల్యాప్‌టాప్‌ను పగలగొట్టడం, సోషల్ మీడియాలో నకిలీ ఖాతాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా, నిందితుడికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరో మహిళతో కూడా సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు కొత్త ఆధారాలు సేకరించారు. ఈ రెండు రోజుల విచారణలో ఈ కొత్త కోణంపై పోలీసులు మరింత సమాచారం రాబట్టే అవకాశం ఉంది.

### కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం..
## దేశవ్యాప్తంగా ‘క్యా బోల్తీ పబ్లిక్?’

జంతర్‌మంతర్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్‌లపై చేపట్టిన ఆందోళనల తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్లాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్ణయించింది. సెప్టెంబర్ నుంచి ‘క్యా బోల్తీ పబ్లిక్?’ పేరుతో దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటించారు. ఛత్రపతి శంభాజీనగర్‌లో జరిగిన రెండు రోజుల జాతీయ కోర్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత దీప్కే మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. దేశంలో విద్య పూర్తిగా వ్యాపారంగా మారిందని దిప్కే విమర్శించారు. మొదటి తరగతి ప్రవేశానికే రూ.లక్షల ఫీజులు, భారీ విరాళాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మధ్యతరగతి, ఉద్యోగ కుటుంబాలు పిల్లలను చదివించడం భారంగా మారిందన్నారు. ఉన్నత విద్య, కోచింగ్ పేరుతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్య ప్రతి ఒక్కరి హక్కని, అది అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ అక్రమాలపై జరిగిన ఆందోళనల్లో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారని దిప్కే గుర్తుచేశారు. దేశంలో నిరుద్యోగం కూడా అత్యంత కీలక సమస్యగా మారిందన్నారు.

## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

**యూపీఐ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం.. వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్**

**యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం.. ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు**

**పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం.. సాధారణ వినియోగదారులకు ప్రభావం ఉండదని సంకేతాలు**




డిజిటల్ చెల్లింపులకు సంబంధించి కీలక మార్పులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశానికి మార్గం సుగమం చేసే ‘పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (సవరణ) బిల్లు-2026’ను లోక్‌సభ గురువారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు పాస్ అయింది. ప్రస్తుతం యూపీఐ సహా కొన్ని డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) వసూలు చేయకుండా చట్టపరమైన నిబంధన ఉంది. తాజా సవరణతో ఆ నిబంధన తొలగనుంది. దీంతో భవిష్యత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపై సేవా రుసుములు అమల్లో ఉండగా, యూపీఐకి మాత్రం మినహాయింపు ఉంది. కొత్త బిల్లుతో ఆ పరిస్థితి మారనుంది. అయితే ఈ ఛార్జీలు సాధారణ వినియోగదారులపై కాదు. నిర్దిష్ట పరిమితికి మించిన యూపీఐ లావాదేవీలు చేసే పెద్ద వ్యాపారులు, వ్యాపార సంస్థలకే వర్తించే అవకాశం ఉందని సమాచారం. డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, మౌలిక సదుపాయాల సంస్థలకు ఆదాయం సమకూర్చడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఛార్జీల శాతం, ఏ స్థాయి లావాదేవీలకు వర్తిస్తాయనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు తర్వాత స్పష్టత ఇవ్వనున్నాయి.

### సైబర్ నేరాల నియంత్రణలో
### తెలంగాణ నంబర్ 1: పీఎంవో సమీక్షలో వెల్లడి

అందుకుంది. ప్రజలు ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని టీజీసీఎస్‌బీ సూచించింది. ఫిర్యాదుల పరిష్కారం, నష్టపోయిన డబ్బును తిరిగి పొందడంలో బాధితులకు సహాయం చేసేందుకు ప్రత్యేకంగా 87126 65600 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, సైబర్ బాధితులకు వేగంగా అండగా నిలవడం వంటి నిరంతర చర్యలే తెలంగాణకు ఈ ఘనతను సాధించిపెట్టాయి.

### హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కొత్త క్లౌడ్ రీజియన్..
## ఏఐ సేవలకు మరింత ఊతం

ఎంటర్‌ప్రైజ్ సేవలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ వెల్లడించింది. తెలంగాణలో ఏర్పాటైన ఈ నూతన రీజియన్ ద్వారా వినియోగదారులు తమ డేటాను స్థానికంగానే భద్రపరుచుకోవచ్చు. దీనివల్ల అత్యున్నత భద్రతతో పాటు వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే పూణె, చెన్నై, ముంబై నగరాల్లో మైక్రోసాఫ్ట్‌కు క్లౌడ్ రీజియన్లు ఉండగా, తాజా విస్తరణతో భారత్‌లో అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్ కలిగిన సంస్థగా మైక్రోసాఫ్ట్ నిలిచింది. సేవల్లో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఈ కేంద్రంలో మూడు అవైలబిలిటీ జోన్‌లను ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, 2030 నాటికి నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించే లక్ష్యంతో ఇందులో “జీరో-వాటర్ కూలింగ్” సాంకేతికతను వినియోగిస్తున్నారు. అదానీ గ్రూప్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పీబీ పే వంటి ప్రముఖ భారతీయ సంస్థలు ఇప్పటికే ఈ హైదరాబాద్ రీజియన్ సేవలను వినియోగించుకుంటున్నాయి. భారత్‌లో డిజిటల్, ఏఐ మౌలిక సదుపాయాల కోసం మైక్రోసాఫ్ట్ ప్రకటించిన 20.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులలో భాగంగా ఈ నూతన రీజియన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికతతో విలువైన ఫలితాలను సాధించాలంటే, డేటాకు సమీపంలో నమ్మకమైన మౌలిక సదుపాయాలు ఉండటం అత్యంత కీలకమని పేర్కొన్నారు.

### పోలవరం-బనకచర్లకు
### కేంద్రం బ్రేక్.. ఏపీ ప్రతిపాదన వెనక్కి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఈఏసీ పరిగణనలోకి తీసుకుంది. ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

### రిజర్వేషన్లపై భగవత్ కీలక వ్యాఖ్యలు..
## లబ్ధి పొందిన వారికి ప్రత్యేక సూచన

వివక్ష ఉన్నంత కాలం వాటి అవసరం ఉంటుందని తెలిపారు. సంక్షేమ చర్యలు నిజాయతీగా అమలు చేసి సామాజిక అసమానతలు తొలగించిన రోజే రిజర్వేషన్ల అవసరం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్ల ద్వారా ఇప్పటికే ఎదిగిన వారు తమ సమాజంలోని ఇంకా వెనుకబడిన వారికి అవకాశం కల్పించేలా కోటాను వదులుకోవాలనే ఆలోచనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాంటి ఆలోచన ఇప్పటికే కొందరిలో కనిపిస్తోందని చెప్పారు. అలాంటి భావనను ప్రోత్సహించాలని సూచించారు. రిజర్వేషన్ల అమలును రాజకీయాలకు అతీతంగా చూడాలని భగవత్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని వాడుకోవడం వల్ల సమాజంలో విభేదాలు పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. వాస్తవానికి సామాజిక ఐక్యత కోసం తీసుకొచ్చిన వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. ఇటీవల పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్లపై చర్చ మళ్లీ మొదలైన వేళ భగవత్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు..

**ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ**

**సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం**

**డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు**

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. సంగారెడ్డి వేదికగా జరగనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం వివరాలను నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి ఇప్పటికే ఆమోదించారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖల సమన్వయంతో రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు) ఈ పంపిణీని పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుల తుది జాబితాలను సిద్ధం చేసి, పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా రూపకల్పన చేసిన ఈ రేషన్ కార్డులు లామినేషన్‌తో డెబిట్ కార్డు తరహాలో సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న కార్డుల్లా కాకుండా, వీటిపై కుటుంబ సభ్యుల ఫొటోలు, పేర్లకు బదులుగా ఒక విశిష్ట సంఖ్య, బార్‌కోడ్ మాత్రమే ఉంటాయి. ఈ బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. నూతనంగా అర్హత పొందిన కుటుంబాలకు సంపూర్ణ ఆహార భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.






## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా యాత్ర

నవాబుపేట్ ఆగస్టు 11 వార్త మిర్రర్ నవాబు పేట్ మండల పరిధిలోని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాజకీయాలకు అతీతంగా భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్, ఘర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యతను చాటుతూ ప్రతి హృదయంలో దేశభక్తి స్ఫూర్తిని నింపుతూ జాతీయ సమైక్యతను బలమైన సంకల్పంతో నవాబుపేట్ మండల కేంద్రంలో ఘనంగా తీరంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది ర్యాలీలో చిన్నలు పెద్దలు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు , ముఖ్యంగా యువత త్రివర్ణ పథకాన్ని చేతపట్టి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో చంద్రకాంత్, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు, గాలయ్య, జైపాల్ రెడ్డి, వెంకటరెడ్డి, నర్సింలు, నాగిరెడ్డి, పద్మారావు, మణికంఠ రెడ్డి, రత్నం, లక్ష్మణ్, రాంరెడ్డి, పద్మారావు, రవి, కరుణాకర్, గౌస్, శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి ,మామయ్య, శ్రీకాంత్, శివ మరియు యువత తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎక్సైజ్ వాహనాలకు బహిరంగ వేలం




కల్వకుర్తి, ఆగస్టు 11 వార్త మిర్రర్ ప్రతినిధి:-

కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను నిబంధనల ప్రకారం బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగస్టు 12వ తేదీ ఉదయం 11 గంటలకు కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్‌లో ఈ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న ప్రజలు, బిడ్డర్లు నిర్ణీత సమయానికి ఎక్సైజ్ స్టేషన్‌కు హాజరై వేలం ప్రక్రియలో పాల్గొనవచ్చని అధికారులు పేర్కొన్నారు.వాహనాల వివరాలు, వేలం ప్రక్రియకు సంబంధించిన ఇతర సమాచారం కోసం కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్‌ను లేదా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.



## మాదారంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

కల్వకుర్తి ఆగస్టు 11 వార్త మిర్రర్ ప్రతినిధి:-

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ స్ఫూర్తితో మాదారం గ్రామంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులతో పాటు శ్రీ సరస్వతీ విద్యామందిర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ ఐక్యత, సమగ్రతను చాటాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, జాతీయ జెండాకు గౌరవం ఇవ్వడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు.జాతీయ జెండాలను చేతబట్టి విద్యార్థులు దేశభక్తి నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండ మండల బీజేపీ అధ్యక్షులు కే. రాజేందర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, శ్రీను, రవీందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రదీప్ గౌడ్, ఎంఆర్పీఎస్ నాయకులు రాజు, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ పివి వాక్సినేషన్, వ్యాధులు గురించి విద్యార్థినిలకు అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 11

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్తినులకు మండల వైద్యధికారి సతీష్ కుమార్ హెచ్ పివి వాక్సినేషన్, థింగ్స్ వ్యాధులు వ్యక్తిగత పరిశుభ్రత గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సాధారణంగా ఎదుర్కొనే గర్భాశయ ముఖక్యాన్సర్ ను నివారించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు ఈ వ్యాక్సిన్ అత్యంత మంచి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎ ఎన్ ఎం జ్యోతి, ఉపాధ్యాయురాలు లక్ష్మి లు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యత తోనే సనాతన ధర్మంపై విద్రోహుల దాడులను అరికట్టవచ్చు...

### వీరాపూర్ శ్రీరామ హృదయ కలశ యాత్రలో భగవద్గీత ధర్మ ప్రచారకులు జవ్వాజీ శ్రీనివాస్ గౌడ్...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 11

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, లోకకల్యాణం, ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణ జరగాలనే విద్రోహుల, తీవ్రవాదుల నుండి దేశం సంరక్షించ బడాలనే, భక్తుల ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలనే సత్ సంకల్పాలతో వీరాపూర్ లో భగవద్గీత ధర్మ ప్రచారక్ లు జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో, వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశ యాత్ర గ్రామ పంచాయితీ నుండి శ్రీ హనుమాన్ దేవాలయం వరకు ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు చెరుకు మధు శర్మ, వికాస తరంగిణి బాధ్యులు చిలుకమర్రి శ్యామసుందరాచారి, వేల్పుల స్వామి యాదవ్, గన్నవరం గంగాధర్ లు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని సర్పంచ్ డిండిగాల గంగురామస్వామి గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నీలి మహేందర్, ఉపసర్పంచ్ దంపాల నర్సారెడ్డి లకు అందజేయడంతో గ్రామపంచాయతీ నుంచి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వరకు జై శ్రీరామ్ నినాదాలతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహకులు, భగవద్గీత ధర్మ ప్రచారకులు జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడూతూ హిందువులు కులాల వారిగా, రాజకీయాల వారిగా విడిపోవడం, అనైక్యత కారణంగా హిందువుల శక్తిపీఠాలు, శక్తి కేంద్రాలైన దేవాలయాలపై, సనాతన ధర్మంపై కొందరు విద్రోహులు దాడులు చేయడం చూడడం బాధాకరమని, కేవలం సనాతన ధర్మంలోనే లోకా సమస్తా సర్వేజన




సుఖినోభవంతు, స్వీయ ఆరాధన, సర్వ ఆధరణ అనే ఆచరణాత్మకత కనిపిస్తుందని, హిందువుల ఐక్యత తోనే దేవాలయాలు, సనాతన ధర్మంపై విద్రోహుల దాడులను అరికట్టవచ్చని ఇకనైనా హిందువులు ఐక్యంగా వుండాలని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ జిల్లా సహకార్యవాహ్ కొంగరి సాయికృష్ణ శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకుని నిత్యజీవితంలో ఆచరించాలని అన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కవి రచయిత కనికరపు స్వామి, జవ్వాజి రాములు, సోమ రాజు, మోతె ప్రదీప్, దమ్మ రాజు, కోమటి రమేష్, నారాయణ, బైరి అక్షయ్, నరేందర్, లచ్చన్న, లత, లలిత, శ్రీమతి, లావణ్య, మమత 200 మంది అంజనేయ స్వామి భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి శ్రీరామ హృదయ కలశ యాత్ర

వార్త మిర్రర్, మందమర్రి ఆగస్టు 11:

శ్రీ సీతా రామచంద్ర స్వామికి సహస్ర కళాశాలతో జరగనున్న అభిషేకంలో పట్టణంలోని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావా లని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు కోరారు. మంగళవారం పట్టణం లోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి 70వ తిరునక్షత్రం ఉత్సవాల సందర్భంగా మహిళలు కోలాటాలు, భజనలతో కలశ యాత్రను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుత యాంత్రిక సమాజంలో మానవీయ విలువలు, ప్రేమ ఆప్యాయతలను పెంపొందించాలన్నారు. సఖ్యత, గౌరవం, స్నేహశీ, కుటుంబాలలో, సమాజంలో పెంపొందించాలని కోరారు. వీటన్నింటికీ ఆదర్శంగా ఉండే శ్రీరామచంద్ర స్వామిని మన హృదయంలో నింపుకుంటూ స్వామి వారి హృదయంలో మనమందరం చేరి ఉండాలని ఆశిస్తూ పట్టణ వ్యాప్తంగా ఇంటింటికి శ్రీరామ హృదయ కలశం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని భక్తి భావాన్ని చాటాలని కోరారు. అనంతరం ఆలయంలో కలశ పూజ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు




శ్రీకరాచార్యులు, శ్రీనివాసచార్యులు, పాండే ఆచార్యులు, శ్రీరామ కలశ యాత్ర నిర్వాహకులు ఆకుదారి లక్ష్మీనారాయణ, పైడిమల్ల అరుణ్ కుమార్, రామటెంకీ దుర్గారాజు, పోతరవేణి సదానందం, దుస్స రాజన్న, వాసాల కుమార్, రాజు, అనిల్ యాదవ్, శశి రెడ్డి, ఉదయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

### సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### ఆదివాసీలకు ఘన సత్కారం..
### సంప్రదాయాలు, సంస్కృతిపై అవగాహనకు పిలుపు



దేవరకొండ ఆగష్టు 11 వార్త మిర్రర్:::::ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు)లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సుమారు 80 మంది ఆదివాసీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా డీటీడీఓ నల్లగొండ పి. కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏటీడీఓ ఎం. శ్రీనివాస్, హెచ్ఎం ఎ. కవిత, హెచ్‌డబ్ల్యూఓ ఈ. శేఖర్ రెడ్డి, ట్రైబల్ డిపార్ట్‌మెంట్ హెచ్ఎంలు, హెచ్‌డబ్ల్యూఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ ఆధారంగానే చేయూత పెన్షన్ అందించాలి

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 11( వార్త మిర్రర్ ):

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో చేనేత కార్మికుల పట్ల సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నారాయణపూర్, ఎంపీడీఓ, ప్రమోద్ కుమార్ ను తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిలను నారాయణ పూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికులకు వారి సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్నే అర్హతకు ప్రామాణికంగా గుర్తిస్తుండగా, చేనేత కార్మికులకు మాత్రం చేనేత ఽ జౌళి శాఖ ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేయడం సమంజసం కాదని అన్నారు.చేనేత సహకార సంఘాల్లో సభ్యుల పూర్తి వివరాలు, సభ్యత్వం, వృత్తి సంబంధిత సమాచారం అధికారికంగా నమోదు చేయబడి ఉంటుందని, అలాంటి పరిస్థితిలో సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్ని అంగీకరించకుండా అదనంగా శాఖ ధ్రువీకరణ కోరడం వల్ల పేద చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అందువల్ల చేనేత సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్నే చెల్లుబాటు అయ్యే ఆధారంగా గుర్తించి, సహకార సంఘంలో సభ్యత్వం కలిగి 50 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన పేద చేనేత కార్మికులందరికీ చేయూత పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కి ప్రభుత్వ



దృష్టికి తీసుకెలలేని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కార్యదర్శి దోర్నాల అంజయ్య డైరెక్టర్లు మేకని యాదగిరి, సురపల్లి రాములు మేనేజర్ వెంకటేశం మేకల రామకృష్ణ, దోర్నాల శ్రీనివాస్ గుర్రం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# చేరుపల్లి రామాంజమ్మ మృతి బాధాకరం

### -దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 11 వార్త మిర్రర్:::::ఐ

దేవరకొండ పట్టణానికి చెందిన చేరుపల్లి రామాంజమ్మ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని 10వ వార్డులో చేరుపల్లి రామాంజమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.రామాంజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లగాసు సత్యనారాయణ, గాజుల రాజేష్, పగడిమర్రి రఘురాములు,నిరంజన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# టిపీసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ జనరల్ సెక్రటరీగా - వింజమూరి శేఖర్





దేవరకొండ ఆగస్టు 11 వార్త మిర్రర్::

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపీసిసి)ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ జనరల్ సెక్రటరీగా నన్ను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, టిపీసిసి నాయకత్వానికి, ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు మరియు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.నాపై విశ్వాసం ఉంచి ఇంతటి ముఖ్యమైన బాధ్యతను అప్పగించడం నాకు ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అంకితభావంతో పనిచేస్తాను.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, భారత రాజ్యాంగం అందించిన సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలకు కట్టుబడి పనిచేస్తూ, ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తాను.రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేయడం, ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున నిబద్ధతతో పనిచేయడం నా ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తాను.నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి, నాకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ బలోపేతం కోసం, ఎస్సీ వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయం కోసం మరింత బాధ్యతతో, నిబద్ధతతో పనిచేస్తానని వారు తెలిపారు.

# ఏఐ యుగంలో నైతికతతో కూడిన సమాచారమే కీలకం






సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 11: కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, డిజిటల్ సాంకేతికతలు వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో ప్రజా సంబంధాల రంగంలో విశ్వాసం, నిజాయితీ, పారదర్శకత మరింత కీలకమని సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సీఈఓ డాక్టర్ శ్రీరామ్ బిరుదవోలు అన్నారు. సి.వి.ఎన్. పీఆర్ ఫౌండేషన్, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో 19వ జాతీయ ప్రజా సంబంధాల విద్యా దినోత్సవాన్ని గురువారం రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐ సురానా ఆడిటోరియంలో నిర్వహించారు.ప్రజా సంబంధాల రంగంలో మార్గదర్శకుడు డాక్టర్ సి.వి. నరసింహారెడ్డి 93వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు--భూగర్భ శాఖల మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.డీప్‌ఫేక్‌లు, నకిలీ వార్తలు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడంలో పీఆర్ నిపుణులు కీలక పాత్ర పోషించాలని డాక్టర్ శ్రీరామ్ బిరుదవోలు సూచించారు. సైబర్ భద్రతలోని 'నమ్మవద్దు.. ధ్రువీకరించు' అనే సూత్రాన్ని సమాచార రంగంలోనూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్లిష్ట సాంకేతిక అంశాలను ప్రజలకు సమర్థవంతంగా వివరించడంతో పాటు సంస్థల ప్రతిష్ఠను కాపాడటంలో పీఆర్ నిపుణుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రజా సంబంధాల నిపుణులు సత్యం, విశ్వాసం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయాలని అన్నారు. పీఆర్ విద్యాభివృద్ధికి డాక్టర్ సి.వి. నరసింహారెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొంటూ ఆయనకు నివాళులర్పించారు.

**......పలువురికి జాతీయ పురస్కారాలు**

ఈ కార్యక్రమంలో భాగంగా పలు జాతీయ

పురస్కారాలను అందజేశారు. ఢిల్లీలోని గెయిల్ (ఇండియా) లిమిటెడ్ చీఫ్ మేనేజర్ (కార్పొరేట్ కమ్యూనికేషన్స్) సైకత్ చక్రవర్తికి డాక్టర్ సి.వి. నరసింహారెడ్డి--పీఆర్ఎస్ఐ బెస్ట్ పీఆర్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్--2026 అవార్డు ప్రదానం చేశారు. చెన్నై సీపీసీఎల్ సీనియర్ మేనేజర్ డాక్టర్ వి. పలనియప్పన్‌కు జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్, ముంబై బ్లూమింగ్‌డేల్ పీఆర్ సంస్థ సీఈఓ విక్రమ్ ఖర్వేకి పీఆర్ వాయిస్ లిటరరీ ఎక్సలెన్స్ రికగ్నిషన్ పురస్కారాలు అందజేశారు.పీఆర్ అధ్యాపకులు, అకడమిక్ కౌన్సిలర్లు, పీఆర్ఎస్ఐ విద్యా కార్యక్రమాల కమిటీ కన్వీనర్లను సత్కరించారు. పబ్లిక్ రిలేషన్స్‌లో అత్యధిక మార్కులు సాధించిన 18 విద్యాసంస్థలకు చెందిన 22 మంది విద్యార్థులకు కూడా పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ కంభంపాటి యాదగిరి, సి.వి.ఎన్. పీఆర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సి. రమాదేవి, కార్యదర్శి సి. రవీందర్‌రెడ్డి, 'పబ్లిక్ రిలేషన్స్ వాయిస్' సంపాదకుడు వై. బాబ్జీ తదితరులు పాల్గొన్నారు. సుమారు 150 మంది పీఆర్ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

# భూగర్భ జల సంరక్షణ కోసమే జలసిరిలో ఇంకుడు గుంతల నిర్మాణం...

**- ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 11

భూగర్భ జల సంరక్షణ కోసమే జలసిరిలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో బుధవారం ప్రారంభించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతకు సర్పంచ్ జువ్వి నర్సింహ్మా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు వృధా కాకుండా, భూగర్భంలోకి వెళ్లేందుకు ఇంకుడు గుంతలు దోహదపడతాయన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసేందుకు వీలుగా, నీటి మట్టాల పెంపుదలకు ఇంకుడు గుంతలు ప్రాముఖ్యత వహిస్తాయన్నారు. భూగర్భంలో నీటిమట్టం పెంపొందించడం ఇంకుడు గుంతలతోనే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో సాధ్యమైనంత వరకు ఇంకుడు గుంతలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సామిడి సంధ్య, ఐతరాజు శారద, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# యూపీఐ ద్వారా పీఎఫ్ విత్ డ్రా చేసుకోవచ్చు.. అప్పటినుంచే అందుబాటులోకి.. ముందుగా ఈ యాప్‌లోనే..

ఈపీఎఫ్ఓ అనేక కొత్త మార్పులను ఇటీవల అమల్లోకి

తీసుకొస్తుంది. పీఎఫ్ విత్ డ్రా, ఇతర నిబంధనల్లో కాలక మార్పులకు శ్రీకారం చుట్టింది. అయితే త్వరలో పీఎఫ్ క్లెయిమ్ చెల్లింపులు మరింత వేగవంతం కానున్నాయి. ఎందుకంటే యూపీఐ ఫీచర్ త్వరలోనే అందుబాటులోకి రానుంది.మీ పీఎఫ్ అకౌంట్లోని డబ్బులను విత్ డ్రా చేసుకోవాలనుకుంటున్నారా..? అయితే ఇది మీ కోసమే. ఒక నెల రోజుల్లో కీలక ఫీచర్ అందుబాటులోకి రానుంది. అదే పీఎఫ్ యూపీఐ విత్ డ్రా ఆప్షన్. దీనిపై ఎప్పటినుంచో చర్చ జరుగుతుండగా.. ఎప్పుడెప్పుడు అందుబాటులోకి వస్తుందా అని పీఎఫ్ ఖాతాదారులు ఎదురుచూస్తున్నారు. త్వరలోనే ప్రవేశపెడతామంటూ కేంద్రం ప్రకటనలు చేస్తున్నా.. ఇప్పటివరకు రాలేదు. కానీ ఇప్పుడు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. సెప్టెంబర్‌లో ఈ ఫీచర్‌ను ఈపీఎఫ్ఓ ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు ఈపీఎఫ్ఓ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి. ఇది అందుబాటు లోకి వస్తే యూపీఐ ద్వారా సెకన్లలోనే మీ పీఎఫ్ నగదు విత్ డ్రా చేసుకోవచ్చు. క్లెయిమ్ అందుకునేందుకు రోజుల తరబడి వేచి ఉండాల్సిన

అవసరం ఇకపై ఉండకపో వచ్చు.యూపీఐ ద్వారా పీఎఫ్ నగదు ఎలా తీసుకోవాలి..?కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఛీూజ×) ప్రస్తుతం యూపీఐ వ్యవస్థను నడుపుతోంది. ఈ సంస్థ ఇప్పుడు ఈపీఎఫ్‌తో కలిసి పీఎఫ్ యూపీఐ విత్ డ్రా సేవలను అభివృద్ధి చేస్తోంది. ప్రస్తుతం టెస్టింగ్ దశలో ఉండగా.. ఇది దాదాపుగా పూర్తి కావొస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్‌పీసీఐ సహకారంతో ఈపీఎఫ్ఓ ఈ ఫీచర్ తీసుకొస్తుంది. ఎన్‌పీసీఐ ఆధ్వర్యంలో భీమ్ యూపీఐ యాప్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ యాప్‌లో తొలుత పీఎఫ్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించనున్నారు. యూపీఐతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్లోకి నేరుగా పీఎఫ్ నగదు పొందవచ్చు. దీని వల్ల క్లెయిమ్, చెల్లింపు ప్రాసెస్ మరింత వేగవంతం అవుతుంది. క్లెయిమ్ ఆమోదం పొందిన తర్వాత యూపీఐకి లింక్ అయిన బ్యాంక్ అకౌంట్లోకి నేరుగా నగదు బదిలీ చేసుకోవచ్చు. తొలుత భీమ్ యాప్‌లో ప్రవేశపెట్టనుండగా.. అనంతరం మిగతా యూపీఐ ప్లాట్‌ఫామ్స్ ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం లాంటి వాటిల్లో తీసుకురానున్నారు.దశల వారీగా




అన్ని యూపీఐ ప్లాట్‌ఫామ్స్‌దశల వారీగా అన్ని యూపీఐ ప్లాట్‌ఫామ్స్‌లో పీఎఫ్ విత్ డ్రా చేసుకునే అవకాశాన్ని అందుబాటులోకి తీసుకొస్తారు. అయితే యూపీఐ ఆప్షన్ ద్వారా నగదు పొందాలంటే ఖచ్చితంగా సభ్యుడి యూఏఎన్ యాక్టివ్‌గా ఉండాలి. ఆధార్, పాన్, బ్యాంక్ కేవైసీ వివరాలు అప్డేట్ చేయాలి. యూపీఐకి బ్యాంక్ అకౌంట్ లింక్ అయి ఉండాలి. ముందుగా ఈపీఎఫ్ఓ పోర్టల్ ద్వారా పీఎఫ్ క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. అధికారులు క్లెయిమ్ ఆమోదించాల్సి ఉంటుంది. అనంతరం యూపీఐ ద్వారా సభ్యుడి బ్యాంక్ అకౌంట్‌కు నగదు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. అయితే యూపీఐ సౌకర్యం ఉన్నంత మాత్రాన ఎప్పటికప్పుడు విత్ డ్రా చేసుకోలేరు. ఉద్యోగం మానేసినా, హెల్త్ ఎమర్జెన్సీ, విద్య, వివాహం వంటి సమయాల్లో ఈపీఎఫ్ఓ నిబంధనలకు లోబడి ఉపసంహరించుకోవాల్సి ఉంటుది.

# ఓయూ నూతన ఇన్‌స్పెక్టర్‌గా వి. దాసు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 11: ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా వి. దాసు మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. 2007 బ్యాచ్ కు చెందిన దాసు పోలీస్‌స్టేషన్‌లోని తన ఛాంబర్‌లో ఆయన బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు ఓయూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఎం. మహేష్‌గౌడ్ టాస్క్‌ఫోర్స్ సిఐ గా గోల్కొండ జోన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వి. దాసును నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ సిబ్బంది నూతన ఇన్‌స్పెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చినుకని మల్లేశం యాదవ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 11

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన చినుకని మల్లేశం యాదవ్‌ను భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీ బలోపేతానికి, ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మల్లేశం యాదవ్‌ను శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి మల్లేశం యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ ఓబీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.





# పంతంగి గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో శోభారాణి.....

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 11

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలోని హైస్కూలు ను జడ్పీ సీఈవో శోభారాణి సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ డ్రెస్ పంపిణీ చేయడం జరిగింది. తనంతరం స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటడం జరిగినది. గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల గురించి సంబంధిత ఏఈ ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఎంపీడీవో శ్రీలత,సర్పంచ్ శ్రీలత సుందర్,పంచాయతీ కార్యదర్శి పద్మజ, హౌసింగ్ ఏఈ పవన్ కళ్యాణ్, స్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...



# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ సభ్యులు...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 11చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాద్ తన నివాసంలో దేవాలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తనంతరం త్వరలో ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురు స్వామి,పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు పస్తం గంగ రాములు,నూతనంగా ఎన్నికైన ధర్మకర్తలు వర్కల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్ రెడ్డి, గగులోతు అరుణ నాయక్, బొబ్బిళ్ళ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె దవాఖాణకు ఫ్రిజ్ అందజేత సంకీర్త్ ను అభినందించిన పలువురు......

వార్త మిర్రర్ రాయికల్ ఆగస్టు 11జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో పల్లె దావఖానాలో ఫ్రిజ్ లేదని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, మండల మెడికల్ ఆఫీసర్ సతీష్, డాక్టర్ సుప్రియ కోరగా అల్లీపూర్ మాజీ సర్పంచ్ క్రీ.శే. బాలే సత్యనారాయణ , క్రీ. శే జిల్లా లోకల్ ఫండ్ ఆడిటర్ బాలే ప్రభాకర్ జ్ఞాపకార్థం బాలే సంకీర్త్ ఫ్రిజ్ ను అల్లీపూర్ పల్లె దావఖా ణా కు అందించారు ఇందుకు కృషి చేసిన మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్, బాలే రాజేందర్ లను వీరిని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో వేముల సతీష్, గ్రామీణ వైద్యులు నాగభూషణం మండ రవి, అత్తినేని రాజన్న, పల్లె దావఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.